# వాటర్లూ

## 1

మిలిటరి జీనియస్ అనిపించుకున్న నెపోలియన్‌వాటర్లూ అనేయుద్ధంలో నెల్సన్‌చేఓడించబడ్డాడు. అందుకని వాటర్లూ అనేది వాడుకలోకివచ్చింది. అంటే ఘనుడు సామాన్యునిచే ఓడింపబడ్డాడు అనే అర్థమొస్తుంది, బలవంతమైన సర్పము చలిచీమలచేత జిక్కి అని సుమతీశతక కారుడు వ్రాశాడు. బలివామనునిచే ఓడింపబడ్డాడు. నెల్సన్ సామాన్యసైనికునిగా కమిషన్ తెచ్చుకుని నిదానంగా సమర్థత చూపుతూ పైపదవి లోకి పోగలిగాడు. అనాటికి నెపోలియన్‌కి అంగబలమూ క్షీణించింది, అర్థబలమూలేదు. అదితెలుసుకుని యుద్ధానికిదిగరాదు. కానిదిగాడు కనక యెవరి వాటర్లూ వారే సృష్టించుకుంటారని మరో అర్థంగూడా వాడుకలోకి వచ్చింది. ఎవ్విరిమాన్ హాజాహిజు వోన్‌వాటర్లూ అంటారు.

పారనోయియాతో బాధపడుతూ నిర్మల్ అడుసులో కాలేసి గృహస్థు అయినాడు. పారానోయియా అంటే తానేదో మహా మహా గొప్పవాడననీ సమర్థుడననీ తలచటం నిర్మల్ సెలెక్ట్‌చేసిన అమ్మాయి స్టేటస్, నిర్మల్ ఆత్మీయుల నుంచి తెలుగులో చెప్పారు.

దాని తల్లిదండ్రులకి పేరూప్రతిష్ఠలున్నాయా? అలివి గాని అలిని కట్టుకు మురిగి చచ్చేరాముండాకొడుకు? అన్న దాని తల్లికి అనిపించటం, చాతకాక, తండ్రి తానే దాసుడై నాడు. తనకేమీ అప్రతిష్ఠ అంటుకోకుండా చూచుకోగలిగినా, భార్యప్రతిష్ఠ మంటగలుస్తుంటే చాతగానివానివలె చూస్తూకూచున్నాడు. చివరికి చూస్తూనూకూచోలేక ఒక్కరోజులో టపా కట్టేశాడు పోయిపోయి మాతాత పొదలో కాలేశాడని అదేంసంబం

ధం చూసుకున్నావు నువ్వు? కడగాపోయే శనేశ్వరమా కాలి మీదిగా పోవే అని నువ్వు దాన్ని నెత్తినెక్కించుకుంటే యెక్కించుకో. అబరువు మా నెత్తికి యెత్తకు బురదలో దిగితే దిగు ఆబురద నీరు మావంటి మీద చల్లకు నువ్వు తలపెట్టింది జరిగిందంటే, నీకు చిల్లుకానీ రాదు. కండలు కరిగేట్టు కాయకష్టం చేసి సంపాదించుకున్నాది. మీ కేదళలు వడుతుంది, అని ఆంజనేయ దండకం లాంటిది చదివి, నిర్మల్ పెళ్లి అనే భూతాన్ని తోలివేయగలిగామనుకున్నారు. కొడుక్కు మంచి చెప్పామనుకున్నారు. వార్నింగ్ యిచ్చామని తలచారు.

నిర్మల్ నిలబడి విన్నాడు. పక్కనే కావమరిది సుబ్బరాయుడు నవ్వుతూ నిర్మల్ వీపుతట్టుతూ అన్నాడు.

బావా! నిర్మల్ షన్ను చరాస్త్రీ: స్థిరాస్త్రి, మా అత్తయ్యా మామయ్యా అనే మేధావులిద్దరూ పెట్టుకున్న. మేధాయెంటర్ ప్రైజెస్ మీద వచ్చినవే. అత్తయ్యేమో పుట్టింటికెళ్ళి అన్నలను తల్లిదండ్రులను కొల్లగొట్టి దండుకొచ్చేది. దినుసులన్నీ ఉచితమే. మామయ్యేమో వాల్మీకి పూర్వాశ్రమంలో ప్రాచేతసునిలాగా దార్లు కాచి సంపాయించాడు. మజిల్ పవర్ ఉన్న గాఢ మిత్రులుండేవారాయనకు. వాళ్లే ఆయన కుడిభుజాలు. అత్తయ్యామామయ్యా జోలికి పోవోకు గెలవ్వు అనినవ్వుతుంటే మామయ్య జోగినాధం దుడ్డుకర్ర పట్టాడు.

దార్లుకాచేవారి ఆయుధమదే రాబావా! రారా! అని సుబ్బరాయుడు నిర్మల్ని బలంగా లాక్కెళ్లాడు. ఇద్దరూ వెన్నిస్తూపోతూండగా నిర్మల్ తలవెనక్కి తిప్పి అన్నాడు.

నేనే మేనేజ్ చేసుకుంటా మీకేమీ యిబ్బంది కలగనీను. మీరెక్కలకష్టం మీదే.

## 2

చెప్పానుగదూ! పారనోయియాతో బాధపడుతున్నాడనీ పారనోయియా మరోధుష్ఫలితం తెస్తుంది. యెదుట కనవడే వారు తెలివితక్కువ వారులాగా కనబడతారు ఆమానసికవ్యాధి వల్ల నిర్మల్‌బాబు తనజీవితభాగస్వామినిని నందిని అనే అమ్మాయిని తెలివితక్కువదానికింద జమకట్టి కోకొల్లలుగా, ఆర్డర్లు జారీ చేస్తాడు, సలహాలా మొహాన విసిరేస్తాడు.

డబ్బు దాచుకోవటమూ తెలియదు దీనికి ఖర్చు దూబరా చేసే అలవాటున్నట్టున్న అనితలంచినది వాడై డబ్బు అ-దించకుండా నేర్పుగా గృహజీతం కండక్ట్ చేశాడు.

యెన్ని పైకల్యాలున్నా దైవం మెచ్చి సంతునిస్తాడు. పుట్టుగుడ్డీ ధృతరాష్ట్రునికి నూరుగురు కొడుకుల్నీ ఒకకూతుర్నీ యిచ్చాడు. అలాంటి పెద్దమనసుతోనే నిర్మల్‌కీ సంతానామృతమిచ్చాడు. నోటితో గీతామృతం తవబావ అర్జునునకిచ్చిన వాడే వాడు, కాలిగోటినుండి గాంగ అనే ఓషధీసహిత జలమిచ్చిన వాడేవాడు.

బంధువులుబ్బవేసి, కాకాపట్టి పదవీహోదా సమర్థతా ఉన్నాయి సాయపడమనగానే, సంబంధాలు చూసిపెట్టి, కట్నామివ్వటానికి సమయానికి దుడ్డు సమకూరలేదంటే అదిగూడా సమకూర్చేవాడు. ఇయ్యగల యిప్పించగల అయ్యలకే

గాని మీస మన్యులకెలా? రొయ్యకులేదా బారెడు. అనిశతకకా రుడు నిర్మల్‌ని చూసేచూసే కవనం అల్లాడంటారు బంధువులు

తనని తక్కువగా అంచనా వేస్తున్నదేమోనని. నందిని యెదురుగా నిలబడి అభిపయిస్తూ గూడా, తానెంతసమర్ధుడో, తనకెంత వరవతి ఉన్నదో మొహం మొత్తేదాకా చేప్పేవాడు. ఒక్కొసారి అభినయించే వోపికలేక, పెళ్లి చేయించినంతసేపూ తా నుతీసిన పోలారాయిడ్ చిత్రాలు చూపుతూ, కొంత సేపటికి తక్కినవి నువ్వుచూడు. అనిచేతులో పెట్టివెళ్లేవాడు. మొత్తం నాలుగొందల చిత్రాలు మళ్ళి రాత్రిభోజనాలయాక వక్క మీదజేర

సెంటర్‌బాగా చేశానా నందినీ? ఒక్కొకటీ నాలుగు ప్రింట్స్‌తీయమని కలర్‌లాబ్‌లో యిచ్చివచ్చా ఒకసెట్‌బ్రైడ్‌కి మరోటి గ్రూప్‌కీ. యింకోటి తల్లిదండ్రులకీ మరొకస్పేర్‌సెటు మనకీ అల్బమ్స్ తెచ్చా. నువ్వు వరుసక్రమంలో, కార్నర్స్ పెట్టి అతికించు. మరో ఆల్బమ్‌లో పూరికే పేపర్‌కింద దూర్చ టమె పోటోలు. అని అల్బమ్స్ చూపాడు వికసించనమొహంతో నందిని వంకచూశాడు.

మరో పెళ్లిజరిపి, యేకంగా. వీడియో అద్దెకితెచ్చి ఫిల్మతీసితెచ్చి నందినికి చూపాడు.

పెళ్లికూతురు బాగున్నాదిగదూ. నేను చెప్పాకె పెళ్లి స్థిరపడింది, అందాకా యేదోతగాదాపెట్టారుట. అని ఆనం దాబ్ధిలో ఓలలాడాడు.

వెర్రిపెయ్య విధాన అనుకుని నందిని నవ్వుతూ నిర్మల్ పారనోయియాని భరించేది. సెక్యూరిటీ యిస్తున్నాడని చూపేది.

ఆవ్యాధితోనే స్వంత సంతానానికి మూడుముళ్లూ పడే యిస్తాడనీ, సప్తపది చూస్తాననీ. నాతిచరామి అనిపింటాననీ పెద్ద ఆశలు పెంచుకున్నది నందిని. కాలం పరుగెత్తింది.

అటువంటి సంఘటనలేవీ జరక్కపోగా, మరోవింత మానసికవ్యాధి కలిగిన భువనసుందరిని యింటికి తెచ్చాడు నిర్మల్‌బాబు, భువనసుందరి వ్యాధిపేరు శ్చిజో ఫ్రెనియాట. భువనసుందరి నిర్మల్‌బాబు మేనమామకూతురే. పెళ్లి అయింది సంతుదక్కలేదుట బాలగండాలతోనే పోయారుట. లివల్‌వచ్చి ఒకరూన బ్లడ్ కాన్సరొచ్చి మరోపసివాడు, సిలియర్ డయెరియా వచ్చి, మరోబిడ్డ బ్రెయిన్‌ట్యూమర్, పసిగర్లు అలా అటాక్‌చేసి ఒకరంటనూ దక్కనీయలేదుట, భర్త రెయిల్ ఫోర్సులో ఉద్యోగి. అందం, డబ్బు హోదా అన్నీ నీటగలిపి ప్రమాదంలో పోయాడుట ఇన్ని ఆఘాతాలవల్ల భువనసుందరి వికలమైంది జబ్బులేతలో వుండగా హోమియో వైద్యం చేయించారుట. అది సైడ్‌యెఫెక్టుయిచ్చింది. ఫలితంగా శ్కిజోఫర్నియా తాకింది.

నందిని పెద్ద బిల్డింగ్‌లో వుంటున్నది. ఆబిల్డింగ్‌లోకి రాజకీయాలు జొరబడ్డాయి. రకరకాలపార్టీపక్షాలు గుమిగూడారు. సుందరికి అంగరక్షకులుగా ఆమెతల్లిదండ్రులూ. నిర్మలని కనిపెట్టి చూస్తూ అతను దోపిడికి గురికాకుండా చూచేందుకు అతని తల్లిదండ్రులూ. ఆమాటకొస్తే సుందరి అత్తమా

గూడా సుందరి తెల్లకాగితం మీద పంతకం చేయకుండా ఛదరి తలుతీసుకునేందుకూ పోగుబడ్డారు బంగ్లాలో.

ఇంతమంది తనపక్షమున్నారని అర్థంకాగానే సుందరి పగలూ, సెగలూ, ముద్దులూ పేట్రేగాయి. నోటికి హద్దులేక పోయింది.

నందిని దొడ్లో దొండపాదు దగ్గరనిలబడి, దొండకాయలు లేతవితానుకోస్తూ పనిమనిషిచేతా కోయిస్తున్నది. అక్కడికొచ్చి కళ్లుపెద్దవిచేసి దబాయించింది సుందరి,

నీకిక్కడ అధికారం_ గౌరవం లేరపోయినా, నిర్మల్‌ని యెందుకంటి పెట్టుకుంటావూ?

నేను వెళ్ళిపోతే, నిర్మల్‌బాబు వెళికి వెంటపెట్టుకొచ్చాడు- నువ్వలా నన్ను విడిచివెళ్లిపోతే నాకు అగౌరవం నిందలూవస్తాయి పిల్లలు శలవలకు యింటికి రాగానే నువ్వుకనపడాలి, లేకపోతే నన్ను గురించి దురభిప్రాయం కలుగుతుందివాళ్లకి. ఇప్పటికే నామీద దుర్బోధలుచేశారు మీవాళ్లు యెటూ వెళ్లద్దు అనికట్టడి చేశారు. తెగించి వెళ్లినా నామీద నిఘావుంటుంది. మళ్లావట్టు బడాతా' అన్నది నందిని. ఆమెవంక చూడనుగూడా చూడలేదు దొండతీగకింద దూరింది.

తలకు పోసుకున్నతల అరబెట్టుకుంటున్నాది సుందరి. వలిపెంలాంటి చీరా, వెళ్లిపోకముందో వస్త్రం వేసింది.

నాపిల్లలంతా పోయి నీపిల్లలే యెలాబతికి బట్టకట్టారూ?

దొండకాయలు ఒడిలో బుట్టలోపోస్తూ నందిని అన్నాది.

వాళ్ళకు సూకలు చెల్లక బతికిబట్టకట్టారు, వారిని కన్న వాడు దానకర్ణుడు. ఆదాన ఫలితం వీళ్ళకిదక్కాల్సి వున్నదన్న మాట. శ్రావణమంగళవారాలు నోచి తల్లివుణ్ణావనచేసి కూతురి కిస్తుంది, అలాగా ఋణానుబంధరూపేణా పశుపత్నీ సుకాలయా, అని నవ్వుతూ దొండకాయల బుట్ట అందుకుని వెళ్ళిపోయింది వందిని, వనిమనిషి యెగాదిగాచూసి వెళ్ళిపోయింది.

భువనసుందరికి నయమౌతుందని భరోసాయిచ్చిన డాక్టరమ్మరాగానే, తక్కిన వాళ్లు తమనూ పరీక్షించి మందివ్వ మన్నారు.

అందరికీ అదేజబ్బు! నేను మానసికవ్యాధుల స్పెషలిస్టు పని తెలియదేమో వీరికి! అని నవ్వుకుంటూ వారి కంప్లెయింట్సు వింటూ వారిరోగాలు నిర్ధారించింది డాక్టరమ్మ, ఒకరికి ధనదాహ మైతే మరొకరికి అధికారదాహం అలాగాసుకున్నాది. ప్రిస్క్రిప్ నిస్తా అని వెళ్ళిపోయింది.

డాక్టరమ్మయిచ్చిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం, నిర్మల్‌బాబు సుందరిని ముద్దుచేస్తు నుదుటిమీద రాస్తూ అలకలుదిద్దుతూ, పక్కనే శయనిస్తు, పిట్ట కథలు చెప్పినవ్విస్తు దగ్గరుండి భోజనం తినిపిస్తున్నాడు.

నిర్మల్ మొదటతనకో స్త్రీని సెలెక్టు చేసుకున్నప్పుడు ఆంజనేయదండకం చదివి, భూతాన్ని పారదోలినతల్లిదండ్రులు నిర్మల్ చారుచర్య గమినించి పెళ్లాడాలి అగుర్తుచేశారు నిర్మల్‌కి

నిర్మలా! నువ్వు సుందరిని పెళ్లాడాలి. వాళ్లువాళ్లు దాని వంటి మీదనగలన్నీ ఒలిచితీసుకుని అమ్మేసిడబ్బు చేసుకుంటు న్నారు, రేపు దాని భూమీ రాయించుకుంటారు. బాంక్ నిల్వలూ అయిపోతాయి. ప్రపంచం చూసి చెపుతున్నాము నువుదాన్ని కాపాడాలి. అదొట్టి వెర్రిబాగులపిల్ల మీకుచిన్నప్పటి నించే తెలుసు. జబ్బుచాలావరకు తగ్గిపోయింది నీదగ్గరే వుంటుంది.

నిర్మల్ నిర్మలంగా నవ్వి, నాకిష్టమే మీరు అనుమతి స్తేరి. నామీదికే కేసురాదు. వాళ్ళవాళ్లిక్కడే వున్నారుగా వాళ్లూ ఒప్పుకోగానే చేసేసుకుంటాను, నందినికే అధికార మున్నదిగనక. ఇంటికి కాపలి వుంటుంది. అన్నాడు.

భువనసుందరి, అత్తవారూ, కన్నవారూ అసంబంధాన్ని పొలిటికల్స్‌తో ముడిపెట్టారు.

అత్తవారే వారేమో గడుస్థనం వెల్లడయెట్లు. మాకోడలు పెళ్లాడిందంటే, దాని భృతికి దానికి రెండెకరాలేవస్తాయి. మాది సమిష్టి కుటుంబం. మాఃబ్బాయి వేరుపడలేదు. మాఆస్తిమాకే చెందుతుంది నిర్మల్ అన్నీతానే చూస్తానని హామియివ్వాలి. అన్నారు.

సుందరి తల్లిదండ్రులేమో, మేము మాఅమ్మాయిని కని బెట్టుకుని దాని దగ్గరే వుండాలని నిశ్చయించుకున్నాము, నందిని అసూయచేత మాఅమ్మాయికి విషంపెట్టించచ్చు. దానికి శరణమిచ్చి పంపేస్తే బాగుంటుంది. ఒకఒరలో రెండు కత్తులిముడు తాయూ? అని చావు కబురు చల్లగా చెప్పారు.

ఆకిరితం రోజే అడిషనల్ జడ్జీగా ప్రమోషన్ పొందిన నిర్మల్ నిదానంగా తీర్పు చదివాడు.

మీరంతా రాజీపడండి. కోర్టు దాకా యెందుకూ అర్వోకేట్లు లాభం పొందుతారు యెవరిఖర్చులు వారు పెట్టుకుంటూ, అందరూ నాదగ్గరే వుండచ్చు. భువనసుందరికి బాగా నిమ్మళిం చగానే, ఆమెను మంచి జాబ్‌లో పెడదాము లేదా వ్యాపారం పెట్టిద్దాము రెడీమేడ్ గుడ్డలషాపుగానీ, ఫాన్సీషావుగానీ బాగుం టుంది. సేల్సుగళ్‌వుంటుంది. సుందరి గల్లాపెట్టెదగ్గరుంటుంది. ఆమెనుచూసేవస్తారు కొనేవారు. అంతా చూస్తున్నారు. భువన సుందరి, తలచిక్కు తీసుకుంటూ నవ్వుతూవచ్చి నిలబడిఘట్టిగా అన్నాది.

నేనంతావిన్నా సినిమా తీయటంగూడా వ్యాపారమే నేనే ప్రొడూసర్నౌతా. నేనేహీరోయిన్. ఇక్కడందరూ కలవారేగా. షేర్లుయివ్వండి. లాభాలు పంచుకుందాము భువనసుందరీ బానర్ కింద తీద్దాము. ఆసినిమాపేరు గృహకీయాలలో రాజకీయాలు.

## 3

నందినీ! అని కేకవేశాడు నిర్మల్

సాయంకాలమైంది. పనిమనిషి పిండిదంపుతున్నాది నందిని పిండిజల్లిస్తున్నది, పనివదిలేసి వచ్చి యెదురుగా నిల బడింది యేమిటన్నట్టు చూసింది.

మాపిన్నికి యిద్దరు కొడుకులు. రెండవవాడు సీతాపతి. వాడికి సంబంధం చూడమని పిన్ని వ్రాసింది. మీఅక్క మనమ

రాళ్లి ద్దతు న్నా రు. వారిలో ఒకమ్మాయినివ్వమని నువ్వు సంబంధం స్థిరపరచాలి. మీవాళ్లు కట్నాలు పొయ్యలేరు చూడూ. నేను సీతకినచ్చ చెపుతాను. నామాటవింటాడు నాతమ్ముడు, ఆపెళ్లీడుపిల్లలు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. అలాతిరగరాదు, చెడ్డపేరొస్తుంది. వాళ్ళని కంట్రోల్‌చేసే వారు లేరేమో, పెళ్లీచేయలేక పోతున్నట్టున్నారు. పెళ్లి చేసి పంపేస్తే సీతేకాపాడుకుంటూ కంట్రోల్ చేస్తాడు, ఇది మంచి సంబంధమని ఉత్తరంరాసి ఒత్తిడితేవాలి నువ్వు. నీపెద్దరికం నిలబెట్టుకోవాలి. దాంతో నీకు స్టేటస్ పెరుగుతుంది. అని జడ్జ్‌మెంట్ చదివి నట్టు చెప్పాడు నిర్మల్.

ఇవ్వరు. నేనువ్రాయను. అన్నది ముక్తసంగా,

యెందుకని చెప్పినవని చేయవు? చెప్పి తీరాలి. అన్నాడు అడిషనల్ జడ్జి.

మీజీవిత సంగ్రహం, మీగుణగణాలూ, మీమనస్సులో యేమున్నదీ మీవాళ్ళకి తెలుసు. మొన్ననే ఒక ఆసామీవచ్చి మీరు ఇరవై వేలూ చెల్లుబెట్టటం ముగిసిందని రసీదిచ్చివెళ్లాడు మీలో మీరే సంబంధాలు పెట్టుకోండి.

యెవర్నెదురిస్తున్నారో తెలుసా, నీసాహసెంత? నీ స్తోమతెంత? కర్కశంగా అడిగాడు నిర్మల్.

తెలుసు ఇంటికి కావలి వుండే స్టేటస్‌వున్న ఆడది అడిషనల్ జడ్జీనెదిరిస్తున్నది. స్వంతసంతుని విముఖుల్ని చేసి,

బంధువుల పెళ్లిళ్ళకీ, వూళ్లోవాళ్ల పెళ్లిళ్ళకీ సంబరపడుతూ, ధనసహాయం, మాటసాయం, నిశ్చితార్థం చేసే ధర్మరాజా వెదిరిస్తున్నా. అని గిరుక్కున తిరిగి వెళ్ళబోయింది నంది.

వెళ్ళిపోతున్నట్టై దీని నిలేసినట్లు, ఆగు అని అరిచాడు. నిర్మల్ గెలుపు తనదేకావాలి. చివరిపోరాటం.

నందిని యిటు తిరిగి నిలబడింది.

నువ్వురాయాల్సింది అని శిక్షవేశాడు అడిషనల్ జడ్జి వ్రాత పరికరాలందించాడు, నందిని బల్లముందునిలబడి వ్రాసి యిచ్చింది జడ్జిపోస్టు చేయించాడు.

నాల్గురోజులు గడిచాయి.

నిర్మల్ డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని చూస్తున్నాడు, పొద్దునతొమ్మిది గంటలైంది. ఆదివారం

పోర్టికోలో కారాగింది. అది అద్దెకారు. అందులో నించి యిద్దరు పెళ్లికూతుళ్లూ, యిద్దరు పెళ్లికొడుకులూ దిగారు.

ఎడిషనల్ జడ్జికి నమస్కరించే. యెదురుగా బల్లమీద, స్వీట్‌ప్యాకెట్సు ప్రెజెంట్సూ వుంచారు. నవ్వులు ఒలకబోశారు. కొత్త దుస్తులూ సెంటువాసనా.

తిరుపతి వెళ్ళి పెళ్లిచేసుకుని వస్తున్నాం తాతగారూ. నందిని మామ్మా మీరూ వస్తారని ఆశించాము. ఇన్విటేషన్సు పడేశామే, లోపలికెళ్లి నందిని మామ్మ ఆశీర్వచనం పొంది

వెళ్ళిపోతాం స్కైమ్ చాలదు అతను ఎలక్ట్రానిక్స్ పాసైనాడు స్టేట్స్‌కి వెళ్తున్నానాడు. పేరు సుధాకర్ అని ఒకమ్మాయి పరిచయం చేసింది.

అతను కంప్యూటర్ సైన్సెస్ పాసైనాడు పేరు వింరజన్ తునూ ఆదే దేశం వెళ్ళబోతున్నాడ అని రెండో అమ్మాయి వ చయంచేసింది.

పెళ్ళికొడుకులు నవ్వుతూ నమస్తే చెప్పారు, బూట్లువూడ దీసిసాక్స్‌తో నిలబడ్డారు.

నలుగురు కలకలా నవ్వుతూ నంది నిదర్శనం కోసం లోవలికి వెళ్లారు.

—•—